# ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ మోడల్ పేపర్

**ప్రశ్నల సంఖ్య: 150** **మార్కులు: 150** **సమయం: 150 నిమిషాలు**

*నిన్నటి 'విద్య' తరువాయి...*

**పేపర్ - II: పాలిటీ, ఏపీ హిస్టరీ**

**101.** పాండిత్యానికి, ప్రతిభకి గుర్తింపుగా రాజులు బహూకరించిన గ్రామాలు, అవి పొందిన పండితులు, ఆలయాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.

జాబితా – I
i) అత్తిలి (చాళుక్య భీమ)
ii) నందంపూడి (రాజరాజ నరేంద్ర)
iii) మందడం (రుద్రమదేవి)
iv) నవఖండవాడ (రాజరాజ నరేంద్ర)
v) ముషినికొండ (అయ్యణ మహాదేవి)

జాబితా – II
a) చెల్లవ్వ
b) నారాయణ భట్టు c) విశ్వేశ్వర శంభు
d) పావులూరి మల్లన e) జైన ఆలయం

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-c, ii-d, iii-a, iv-e, v-b
3) i-d, ii-e, iii-a, iv-b, v-c
4) i-e, ii-d, iii-c, iv-b, v-a

**102.** చిలకమర్తి లక్ష్మీ నరసింహం ఏ ఉద్యమ ప్రచార సమయంలో 'భరత ఖండంబు చక్కని పాడి ఆవు' అనే గేయాన్ని ఆశువుగా చెప్పారు?
1) దండి సత్యాగ్రహం
2) వందేమాతర ఉద్యమం
3) రౌలత్ చట్ట వ్యతిరేక నిరసన
4) హోంరూల్ ఉద్యమం

**103.** 'కొల్లాయి గట్టితేనేమి.. మా గాంధీ కోమటై పుట్టితేనేమి..' గేయ రచయిత ఎవరు?
1) కోలాచలం శ్రీనివాసరావు
2) కేతవరపు రామకృష్ణ
3) బాలాంత్రపు వెంకటరావు
4) బసవరాజు అప్పారావు

**104.** జాతీయోద్యమ సమయంలో ఆంధ్ర ప్రాంతంలో నమోదైన మొదటి క్రిమినల్ కేసు?
1) కోటప్పకొండ సంఘటన
2) రాజమండ్రి ఘటన
3) కాకినాడ దొమ్మీ కేసు
4) తెనాలి బాంబు కేసు

**105.** గదర్ పార్టీలో సభ్యుడైన ఏకైక ఆంధ్రుడు?
1) దర్శి చెంచయ్య
2) ప్రతివాద భయంకరాచారి
3) కొండా వెంకటప్పయ్య
4) గాడిచర్ల హరిసర్వోత్తమ రావు

**106.** ఆంధ్రలో రాజకీయ చైతన్యం కలిగించిన తొలి పత్రిక ఏది?
1) జనానా 2) ఆంధ్ర ప్రకాశిక
3) ఆంధ్ర పత్రిక 4) దేశమాత

**107.** పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్ర, తెలంగాణలో అంగీకరించిన మంత్రుల నిష్పత్తి ఎంత?
1) 2 : 3 2) 3 : 2
3) 4 : 5 4) 5 : 4

**108.** తెలుగులో మొదటి యక్షగాన నాటకమైన 'సుగ్రీవ విజయం' రచయిత ఎవరు?
1) కందుకూరి రుద్రకవి
2) సారంగు తమ్మయ్య
3) సంకుసాల నృసింహకవి
4) పొన్నెగంటి తెలగనాచార్యులు

**109.** మనదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రి ఎవరు?
1) జలగం వెంగళరావు
2) టంగుటూరి అంజయ్య
3) దామోదరం సంజీవయ్య
4) నాదెండ్ల భాస్కర్ రావు

**110.** ఆంధ్ర మహాసభ సమావేశాలు, వాటి అధ్యక్షులను జతపరచండి.

జాబితా – I
i) బాపట్ల –1913
ii) బెజవాడ –1914
iii) విశాఖపట్నం –1915
iv) కాకినాడ –1916
v) నెల్లూరు –1917

జాబితా – II
a) కొండా వెంకటప్పయ్య
b) ఎం. రామచంద్రారావు
c) పానుగల్లు రాజా
d) న్యాపతి సుబ్బారావు e) బి.ఎన్. శర్మ

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-c, iv-b, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-d, ii-e, iii-a, iv-b, v-c

**111.** రాయలసీమ మహాసభ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) మద్రాస్ 2) కడప
3) కర్నూలు 4) అనంతపురం

**112.** ప్రత్యేకాంధ్ర ఉద్యమ సాధనకు 'ఆంధ్ర రాజకీయ సమితి'ని స్థాపించిందెవరు?
1) న్యాపతి సుబ్బారావు
2) కె.వి. రెడ్డినాయుడు 3) బి.ఎన్. శర్మ
4) వేదం వెంకట్రాయ శాస్త్రి

**113.** తొలి శాతవాహనుల ముఖ్య ఆధారమైన నానాఘాట్ శాసనాన్ని కనుగొన్నవారు?
1) స్టీవెన్సన్ 2) బ్రౌన్
3) ఎడ్వర్డ్ ఆర్డర్ 4) సైక్స్

**114.** శాతవాహనుల కాలంలో వివిధ పన్నులు, వాటి పేర్లను జతపరచండి.

జాబితా – I
i) కారుకర ii) కర
iii) శుల్కం iv) బలి v) భాగ

జాబితా – II
a) $^1/_6$ భూమి శిస్తు
b) క్రతువుల సమయంలో ప్రత్యేక పన్ను
c) నీటి పారుదల పన్ను
d) తోటలపై పన్ను e) వృత్తి పన్ను

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-a, ii-b, iii-c, iv-d, v-e
3) i-d, ii-a, iii-e, iv-b, v-c
4) i-b, ii-e, iii-d, iv-c, v-a

**115.** భారతదేశంలో వర్తకం చేయడం వల్ల రోమన్ బంగారం భారత్‌కు తరలిపోయిందని రోమన్ పాలకులను హెచ్చరించినవారు?
1) స్ట్రాబో 2) ప్లీని
3) ఒడిరస్ 4) మెగస్తనీస్

**116.** శ్రమణుల సంక్షేమం కోసం తొలిసారి 'మహామాత్య' అనే అధికారులను నియమించిన శాతవాహన పాలకుడు ఎవరు?
1) పూర్ణోత్సంగ 2) మొదటి పులోమావి
3) ఆపీలక 4) కృష్ణ

**117.** శ్రీరాముడి వంశానికి చెందిన వారిగా ఎవరిని పేర్కొంటారు?
1) శాతవాహనులు 2) ఇక్ష్వాకులు
3) శాలంకాయనులు
4) తూర్పు చాళుక్యులు

**118.** ఏ బౌద్ధమత స్థూపంలో ముత్యాలను స్వస్తిక్ ఆకారంలో అమర్చారు?
1) భట్టిప్రోలు 2) నాగార్జునకొండ
3) రామతీర్థం 4) అమరావతి

**119.** బౌద్ధమతస్థులకు అభయమిస్తూ ఒక రాజు శివలింగాన్ని తాకినట్లుగా ఉన్న 'మాంధాత' శిల్పం ఏ ప్రాంతంలో ఉంది?
1) జగ్గయ్యపేట 2) విజయపురి
3) కోరంగి 4) అమరావతి

**120.** నాగళ్లు, గోవులను విశేషంగా దానం చేసి వ్యవసాయాభివృద్ధికి కృషి చేసిన పాలకుడు?
1) రుద్రపురుష దత్తుడు
2) వాసిష్ఠీపుత్ర శాంతమూల
3) రెండో శాంతమూల
4) వీర పురుషదత్త

**121.** ఇక్ష్వాకుల పతనానంతరం స్వతంత్ర పాలకులు ఎవరు?
1) బృహత్పలాయనులు
2) శాలంకాయనులు 3) పల్లవులు
4) ఆనందగోత్రజులు

**122.** విజయనగర పాలకుల కాలంలో ప్రధాన సంగీత సాధనం ఏది?
1) వీణ 2) తంబుర
3) మృదంగం 4) పిల్లనగ్రోవి

**123.** చాళుక్యుల యుగంలో ఏ కులంలో వైదికులు, నియోగులు అనే రెండు శాఖలను ఏర్పాటు చేశారు?
1) క్షత్రియ 2) బ్రాహ్మణ
3) వైశ్య 4) శూద్ర

**124.** ఎవరి పాలనలో శూద్రులు ఉన్నత స్థాయిని అనుభవించారు?
1) కాకతీయుల పాలన
2) విజయనగర పాలన
3) చోడవంశ పాలన
4) పద్మనాయక పాలన

**125.** వేశ్యావృత్తిని ఎవరి కాలంలో ప్రభుత్వం గుర్తించింది?
1) చాళుక్యులు 2) చాళుక్య–చోళులు
3) విజయనగర పాలకులు
4) రెడ్డి పాలకులు

**126.** వెలనాటి చోళ యుగంలో ప్రాచుర్యంలో ఉన్న తెలుగును ఏమని వ్యవహరించారు?
1) ద్రావిడ తెలుగు 2) మార్గ తెలుగు
3) దేశీ తెలుగు 4) జాను తెలుగు

**127.** వెంకటేశ్వర స్వామిపై 32000 సంకీర్తనలు రచించిన అన్నమయ్య ఏ విజయనగర పాలకుడికి సమకాలీనుడు?
1) సాళువ నరసింహ రాయలు
2) ఇమ్మడి నరసింహ రాయలు
3) తుళువ నరసనాయక
4) వీర నరసనాయక

**128.** ప్రఖ్యాతి చెందిన నాగిని శిల్పాలు ఏ దేవాలయంలో ఉన్నాయి?
1) స్వయంభు ఆలయం
2) లేపాక్షి ఆలయం
3) రామప్ప ఆలయం
4) మహానందీశ్వర ఆలయం

**129.** శ్రీకృష్ణదేవరాయల రచన 'ఆముక్త మాల్యద' కు సంబంధించి కింది వాటిలో సరైంది?
1) ఈ గ్రంథాన్ని తెలుగులో రచించారు
2) దీనికి మరో పేరు 'విష్ణు చిత్తీయం'
3) దీన్ని ఆళ్వారిణి 'గోదాదేవి చరిత్ర' ఇతివృత్తంగా రచించారు
4) పైవన్నీ సరైనవే

**130.** శివుడి ఉగ్రరూపమైన 'మైలార దేవుడి' ఆరాధన ఎప్పటి నుంచి ప్రారంభమైంది?
1) మాండలిక యుగం
2) కాకతీయుల పాలనాకాలం
3) రెడ్డిరాజుల కాలం
4) విజయనగర పాలకుల కాలం

**131.** తొలి తెలుగు శాసనాలు వేయించినవారు?
1) రేనాటి చోళులు 2) పాకనాటి చోళులు
3) నన్నూరి చోళులు
4) వెలనాటి చోళులు

**132.** 'విక్రమ సింహపురి'గా పేరొందిన ప్రాంతం?
1) కడప 2) నెల్లూరు
3) అనంతపురం 4) గుంటూరు

**133.** పంచారామాలను నిర్మించిన రాజవంశం?
1) పశ్చిమ చాళుక్యులు
2) కళ్యాణీ చాళుక్యులు
3) వేంగి చాళుక్యులు
4) బాదామీ చాళుక్యులు

**134.** జతపరచండి.

జాబితా – I
i) పాల్కురికి సోమన
ii) యధావాక్కుల అన్నమయ్య
iii) బద్దెన iv) వేమన v) పోతన

జాబితా – II
a) వృషాధిప శతకం b) సర్వేశ్వర శతకం
c) సుమతీ శతకం d) నీతి శతకం
e) నారాయణ శతకం

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-c, iv-b, v-a
3) i-d, ii-e, iii-e, iv-a, v-c
4) i-c, ii-a, iii-e, iv-b, v-d

**135.** రెడ్డి రాజుల కాలంలో ప్రజలు ఆచరించిన మతం ఏది?
1) కాలాముఖ శైవం 2) వీర శైవం
3) పాశుపత శైవం 4) కాపాలిక శైవం

**136.** ఇక్ష్వాకుల రాజలాంఛనం ఏది ?
1) వృషభం 2) సింహం
3) గుర్రం 4) ఏనుగు

**137.** కాపాలిక శైవుల ప్రధాన కేంద్రమైన 'భైరవకొండ' ప్రస్తుతం ఏ జిల్లాలో ఉంది?
1) నెల్లూరు 2) పశ్చిమ గోదావరి
3) తూర్పు గోదావరి 4) ప్రకాశం

**138.** విజయనగర రాజుల కులదైవం?
1) విఠల స్వామి 2) నరసింహ స్వామి
3) వేంకటేశ్వర స్వామి
4) విరూపాక్ష స్వామి

**139.** మహమ్మదీయులకు వ్యతిరేకంగా విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించిన వంశం?
1) పద్మనాయక 2) ముసునూరి
3) సాతాని 4) రెడ్డి

**140.** 'వర్ణ విభేదాలు లేని చాపకూడు' అనే సహపంక్తి భోజన వ్యవస్థను ప్రారంభించిన వారెవరు?
1) నలగామరాజు 2) నాగమ్మ
3) మలిదేవుడు 4) బ్రహ్మనాయుడు

**141.** రెడ్డి రాజుల కాలంలో ప్రసిద్ధి చెందిన గ్రామ దేవత?
1) పెద్దమ్మ 2) పోచమ్మ
3) మాలగూరమ్మ 4) నూకాలమ్మ

**142.** వేంగి చాళుక్యుల కాలంలో బెజవాడలో 'సింహ పరిషత్' పేరుతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన మతశాఖ ఏది?
1) కాలాముఖ శైవం 2) వీర శైవం
3) వీర వైష్ణవం 4) కాపాలిక శైవం

**143.** కింది వారిలో పండితత్రయం కానివారు?
1) శ్రీపతి 2) మల్లికార్జున
3) మారన 4) మంచన

**144.** అనవోతారెడ్డి ఆస్థాన కవి హేమాద్రి రచించిన గ్రంథం ఏది?
1) సాహిత్య చింతామణి
2) సంగీత చింతామణి
3) సంగీత చూడామణి
4) చాతుర్వర్గ చింతామణి

**145.** బంకించంద్ర చటర్జీకి చెందిన ఏ రచనను వాగంటి శేషయ్య తెలుగులోకి అనువదించారు?
1) రజని 2) దుర్గేశ్ నందిని
3) రాజసింహ 4) ఇందిర

**146.** 'నానాసాహెబ్ వస్తున్నాడు' అనే వదంతుల కారణంగానే తిరుగుబాటు చేశానని పశ్చాత్తాపం వ్యక్తం చేసిన తిరుగుబాటుదారుడు ఎవరు?
1) కోరుకొండ సుబ్బారెడ్డి
2) వీర్ సాహెబ్ 3) దండ సేనుడు
4) తురాబ్ అలీఖాన్

**147.** బృహత్పలాయనుల వంశ చరిత్రను తెలిపే ఏకైక శాసనం ఏది?
1) నాగార్జున కొండ శాసనం
2) మంచికల్లు శాసనం
3) కొండముది తామ్ర శాసనం
4) తుండి శాసనం

**148.** తెనాలి బాంబు కేసులో ముద్దాయి ఎవరు?
1) చుక్కపల్లి రామయ్య
2) లక్కరాజు బసవయ్య
3) కాటమరాజు వెంకట్రాయుడు
4) పైవారందరూ

**149.** 'సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషన్' తర్వాతి కాలంలో ఏ పార్టీగా మారింది?
1) ప్రజా సోషలిస్ట్ పార్టీ
2) జస్టిస్ పార్టీ 3) పీపుల్స్ పార్టీ
4) ద్రవిడ మున్నేట్ర కజగం

**150.** తెలుగులో తొలి పత్రిక ఏది?
1) సత్యదూత 2) అమృత వర్షిణి
3) జనానా 4) హితవాది

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 101) 1 | 102) 2 | 103) 4 | 104) 3 |
| 105) 1 | 106) 2 | 107) 2 | 108) 1 |
| 109) 3 | 110) 2 | 111) 1 | 112) 3 |
| 113) 4 | 114) 1 | 115) 2 | 116) 4 |
| 117) 2 | 118) 1 | 119) 1 | 120) 2 |
| 121) 4 | 122) 1 | 123) 2 | 124) 1 |
| 125) 3 | 126) 4 | 127) 1 | 128) 3 |
| 129) 4 | 130) 2 | 131) 1 | 132) 2 |
| 133) 3 | 134) 1 | 135) 2 | 136) 2 |
| 137) 1 | 138) 4 | 139) 2 | 140) 4 |
| 141) 3 | 142) 1 | 143) 3 | 144) 4 |
| 145) 2 | 146) 1 | 147) 3 | 148) 4 |
| 149) 2 | 150) 1 | | |


*ఈ ప్రశ్న పత్రం రూపొందించిన వారు:*
కె. మల్లేశం– పాలిటీ; జి. పుష్పలత– హిస్టరీ.